మాజీ సిఎం కెసిఆర్‌ను కలిసిన క్రాంతి వాలేశెట్టి

కేసిఆర్‌ను కలిసిన క్రాంతి వాలేశెట్టి

రామచంద్రాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త: మాజీ సిఎం కల్వకుంట్ల చంద్ర శేఖర్‌రావును హైదరాబాద్‌లోని నందిని నగర్ లోని కేసిఆర్ నివాసంలో రామచంద్రాపురం పట్టణానికి చెందిన విద్యార్థి విభాగం సర్కిల్ అధ్యక్షులు క్రాంతి వాలేశెట్టి బిఆర్ఎస్ లీగల్ సభ్యులతోకలసి బుధవారం మర్యాద పూర్వకం గా కలుసుకుని నూతన సంవత్సరం శుభా కాంక్షలు తెలిపారు. మాజీ సిఎంను కలిసిన వారిలో లీగల్‌సెల్ సభ్యులు కళ్యాణ్, వేణు, భాస్కర్ గౌడ్, అమృత్, ప్రవీణ్, కార్తీక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త

వైన్‌షాపుల లైసెన్స్ యజమానుల నుంచి
డబ్బులు వసూలు చేయడం చట్ట విరుద్ధం
సిపి విజయ్‌కుమార్

సిద్దిపేట,ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలోని వివిధ ప్రాంతాలలో కొంత మంది వ్యక్తులు వైన్‌షాపుల లైసెన్స్ యజమానుల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు పత్రికల ద్వారా తమ దృష్టికి వచ్చిందని అలాంటి చర్యలకు పాల్పడడం చట్ట విరుద్ధ నేరమని సీపీ ఎస్.ఎం.విజయ్‌కుమార్ బుధవారం తెలిపారు.వైన్స్ షాపులపై ఎవరికైనా ఏవైనా ఫిర్యాదులు, సమస్యలు ఉంటే జిల్లా లేదా రాష్ట్ర స్థాయిలో ఎక్సైజ్‌శాఖ అధికారులకు తెలియజయాలన్నారు. ఎవరైనా బ్లాక్‌మెయిల్‌కు పాల్పడినా లేదా డబ్బు డిమాండ్ చేయడం లాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడినట్లు బాధితులు ఫిర్యాదు చేస్తే వారిపై కఠినమైన చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి పౌరుడు చట్టాన్ని గౌరవించాలని ఎలాంటి చట్ట విరుద్ధ కార్యకలాపాలకు పాల్పడొద్దని సూచించారు.

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రజలకు మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు బుధవారం ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఏడాదిలో సరికొత్త ఆలోచనలు, ఆశయాలు, లక్ష్యాలతో ముందుకు సాగాలని నూతన సంవత్సరంలో అందరికి మంచి జరగాలని అకాంక్షించారు. నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆనంద కరమైన జీవితం గడపాలన్నారు. ప్రధానంగా విద్యార్థులు, యువత నూతన లక్ష్యాలు ఎంచుకొని వాటిని చేరుకునేలా ఒక ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. 2025వ సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2026 లోకి అగుడుపెడుతున్న వేళ అందరికీ శుభం కలగాలని అకాంక్షించారు.

మాజీ మంత్రిని జాతరకు ఆహ్వానించిన ఎమ్మెల్యే

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త: జనవరి 2, 3వ తేదీలలో మొగుడంపల్లి మండల పరిధిలోని ఉప్పరిపల్లి తాండలో కొలువున్న మోతి మాత జాతర ఉత్సవాలకు హాజరుకావాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావుకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు బుధవారం ఆహ్వాన పత్రికను అందచేసి ఆహ్వానం పలికారు. శాసన సభాపక్ష ఉప నేతగా నియమితులైన హరీష్‌రావును బుధవారం ఎమ్మెలే మాణిక్ రావు, మోతిమాత ఆలయ కమిటీ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపి జాతరకు వచ్చి అమ్మవారిని దర్శించుకోవాలని వినతిచేశారు.కార్యక్రమంలో మొగుడంపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షులు సంజీవ్‌రెడ్డి, మాజీ పాక్స్ చైర్మన్ స్రవంతి అరవింద్‌రెడ్డి, బంజార నాయకులు కేసు నాయక్, శంకర్ నాయక్, గోపాల్ బానోత్, నారాయణ జాదవ్, దేవిఆస్ జాదవ్, సంజ్ పవార్ తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు
సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

భోజనాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

గజ్వేల్, డిసెంబరు 31 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆహార పదార్థాలు అన్నం, ఆలుగడ్డ టమాటా, పాలకూర పప్పు, గుడ్డు చేసినట్లుగా వంట సిబ్బంది కలెక్టర్‌కు తెలిపారు. విద్యార్థులకు భోజనం పంపిణీ ప్రక్రియను పరిశీలిస్తూ విద్యార్థులకు రెండు కూరలు ఒకేసారి పళ్ళెంలో వేయాలని, విద్యార్థులకు ఏది నచ్చితే ఆ కూరతో తింటారని వంట సిబ్బందిని ఆదేశించారు. ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయులు రోజు విద్యార్థుల హాజరు ప్రకారం అన్నం, కూరలు సరిపడినంత వండేలా పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు. కామన్ డైట్ మెనూను పాటించాలని, విద్యార్థులకు పౌష్టి కాహారం రుచికరంగా వండాలని, ఏ ఒక్క విద్యార్థికి అన్నం, కూరలు సరిపోకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానోపాధ్యా యుడు, ఉపాధ్యాయులు చదువు, భోజనం వంట సిబ్బంది భోజనం విషయంలో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రతి ఒక్కరూ చట్టాలను గౌరవించాలి
జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీధర్ మంథాని

మాట్లాడుతున్న శ్రీధర్ మంథాని

నారాయణఖేడ్, డిసెంబరు 31 ప్రభాతవార్త : సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలంటే నేరచరిత్ర లేకుండా, చట్టాలను గౌరవిస్తూ, సమాజ ఉన్నతిని కాంక్షించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జ్ ప్రథమశ్రేణి న్యాయవాది శ్రీధర్ మంథాని అన్నారు. బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నారాయణఖేడ్‌లో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో విద్యార్థులకు చట్టాలపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉత్తమ సమాజ నిర్మాణం కోసం నేటి విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకొని సమాజంలోని నేరప్రవృత్తిని రూపుమాపాలన్నారు. ముఖ్యంగా సమాజంలో డ్రంక్ అండ్ డ్రైవ్, డ్రగ్స్, సోషల్ మీడియా, సైబర్ క్రైమ్, ఈవ్ టీజింగ్, వరకట్న వేధింపులు తదితర క్రిమినల్స్ నేరాలు పెరిగాయని వీటి బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్తపడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మన్మథ కిషోర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, చంద్రశేఖర్ ఆచార్య, హమీద్, జైపాల్‌రెడ్డి, సంగ్రామ, భీమ్రావ్ పాల్గొన్నారు.

జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలి
కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజ్‌కుమార్

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 31, ప్రభాతవార్త : ఉద్యోగులు బాగా పనిచేసి జిల్లాను అన్ని రంగాలలో ముందువరుసలో ఉంచుతున్నారని భవిష్యత్‌లో ఇలాగే పనిచేసి జిల్లాను రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలపాలని కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రాజ్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ జిల్లా 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ఉద్యోగులు మరింత ఉత్సహంతో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన జిల్లా అధికారుల దృష్టికి తీసుకొచ్చి పరిష్కార దిశగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ సంఘం పని చేస్తుందన్నారు. తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియర్ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, జిల్లా కార్యదర్శి కోమాండ్ల విక్రమ్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. అసోసియేషన్ ప్రతినిధులు సురేందర్‌రెడ్డి, ఆశ్వక్ అహ్మద్, వెంకటేశ్వర్లు, సుమన్, లింగంచ, రాజశేఖర్‌రెడ్డి, రవీందర్, రాజయ్య, వెంకటేశ్వర్లు, నాగభూషణం, కృష్ణమూర్తి, రాజు, నర్సయ్య, గణేష్, వినయసుకుమారి, జేబీనాసుల్తానా, అరుణ, అనురాధ, జమున, రాణి, స్వాతి, ప్రియాంక, లోహిత, రమాదేవి, సత్యనారాయణ, రాంమెహన్ తదితరులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న దృశ్యం

రైతులు ఆధైర్యపడొద్దు... అందుబాటులో యూరియా
సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

మిరుదొడ్డి, డిసెంబరు 31, ప్రభాతవార్త : రైతులు ఎవరూ యూరియా కోసం ఆధైర్యపడ వద్దని, జిల్లాలో సరిపడ యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి అన్నారు. మండల పరిధిలోని అల్వాల గ్రామంలోగల రైతు వేదికలో యూరియా కార్డుల పంపిణీ ప్రక్రియను ఆమె క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు యాసంగి సీజన్‌లో ఎక్కడా యూరియా కొరత లేకుండా పకడ్బంధీగా ప్రణాళిక ప్రకారం అన్ని సెంటర్లలో రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని పాస్ బుక్ తీసుకొచ్చి యూరియా కార్డులను తీసుకోవాలని రైతులకు సూచించారు. ఒక ఎకరాకు 2 బస్తాల చొప్పున యూరియా పంపిణీ చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు. కౌలు రైతులు అధైర్య పడొద్దని మీరు చేస్తున్న వ్యవసాయ క్షేత్ర పట్టేదర్ పాస్‌బుక్ లేదా జిరాక్స్ తీసుకొస్తే యూరియా అందించడం జరుగుతుందన్నారు.సామాజిక మాధ్యమాల్లో వస్తున్న యూరియా కొరత కథనాలను నమ్మవొద్దన్నారు. ప్రతి రైతుకు యూరియా అందించేలా కృషి చేస్తున్నట్లు వివరించారు. ఆమె వెంట వ్యవసాయశాఖ ఏవో,ఏఈవో తదితరులు ఉన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని

యూరియా కార్డుల పంపిణీని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ హైమావతి

జిల్లా కలెక్టర్ హైమావతి ఆకస్మికంగా తనిఖీ చేసి రోగులకు అందిస్తున్న వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి రిజిస్టర్ తనిఖీ చేసి ఓపి చాలా మందికి చూశారని అభినందించారు.హాజరు రిజిస్టర్ తనిఖీచేస్తూ అనుమతిలేనిదే మెడికల్ ఆఫీసర్ నుంచి సిబ్బంది వరకు ఎవరూ సెలవు తీసుకోకూడదని ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం అందించిన సెలవులు మాత్రం ప్రతి సిబ్బంది వినియోగించుకోవాలని లేనట్లయితే జీతంలో కోత విధించాలని మెడికల్ ఆఫీసర్‌ను ఆదేశించారు. ఫార్మాసి గదిలో మందులను తనిఖీ చేశారు. ఆయా సీజన్‌లకు సంబంధించిన అన్ని మందులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కాలం చెల్లిన మందులు వాడకూడదని ఫార్మాసిస్ట్‌ను ఆదేశించారు. ల్యాబ్ గదిని పరిశీలించి పరీక్షల వివరాలపై ఆరా తీశారు. పరీక్షలు నిర్వహించడానికి అన్ని పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని ల్యాబ్ టెక్నిషియన్‌ను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. గర్భిణి మహిళలను నేల వారిగా మానిటర్ చేసి ప్రభుత్వ దవాఖానలో ప్రసవరం అయ్యేలా చర్యలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్, సిబ్బందిని ఆదేశించారు.

ఓటర్ల మ్యాపింగ్ వారంలోగా పూర్తిచేయాలి
* భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి * సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి మున్సిపాలిటీ, డిసెంబరు 31, ప్రభాతవార్త

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(SIR)లో భాగంగా చేపడుతున్న ఓటర్ల మ్యాపింగ్‌ను వేగవంతం చేసి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆర్డీవోలు, తహసీల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించి ఓటర్ మ్యాపింగ్ పురోగతి, భూభారతి దరఖాస్తుల స్థితి గతులను సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ నిర్ణీత గడువులోగా పూర్తిచేయాలని, బిఎల్వోలు, బిఎల్వో సూపర్‌వైజర్ల సమన్వయంతో ఫీల్డ్‌స్థాయిలో ఓటర్ మ్యాపింగ్ వేగవంతం చేయాలని సూచించారు. ఏఈఆర్ఓ వారిగా రోజువారీ పురోగతి నివేదికలు తీసుకొని రెగ్యులర్‌గా సమీక్షించాలని ఆర్డీవోలకు సూచించారు. జాప్యం జరగకుండా వేగవంతంగా పూర్తయ్యేలా చర్యలు

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

తీసుకోవాలని ఆదేశించారు. భూభారతి పెండింగ్ దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించాలని తహసీల్దార్లకు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చొరవ చూపాలన్నారు. పూర్తి పారదర్శకంగా భూభారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తి చేయాలన్నారు.ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, సబ్ కలెక్టర్ ఉమాహారతి, రెవెన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, ఎన్నికల విభాగపు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


మంత్రి దామోదర్‌ను కలిసిన అవినాష్

మంత్రిని కలిసిన సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర కార్యదర్శి అవినాష్

టేక్మాల్, డిసెంబరు 31, ప్రభాతవార్త: మంత్రులు దామోదర్ రాజ నర్సింహ, పొన్నం ప్రభాకర్, జహీరాబాద్ ఎంపీ సురేష్‌శెట్కార్‌లను బుధవారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శి టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి గ్రామ సర్పంచ్ తలారి అవినాష్‌కుమార్, నాయకులు వినోద్‌పాటిల్, మహేష్‌రెడ్డి, శ్రీశైలంలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామ సమస్యలను ఎంపి సురేష్ శేట్కార్ దృష్టికి తీసుకెళ్లారు.ఆయన సానుకూలంగా స్పందించినట్లు చెప్పారు.సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర కార్యదర్శిగా నియమించడంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలియాజేశారు.

గోవుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు

ములుగు, డిసెంబరు 31 (ప్రభాతవార్త): గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని పోలీసులు బుధవారం అడ్డుకున్నారు. ఎస్ఐ రఘుపతి కథనం ప్రకారం.. మండల పరిధిలోని వంటిమామిడి రాజీవ్‌రహదారిపై ఏర్పాటుచేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అశోక్ లేలాండ్ వాహనాన్ని ఆపడంతో అందులోఉన్న వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వాహనాన్ని పరిశీలించగా పది గోవులను తాళ్లతో కట్టివేసి అవి కనిపించకుండా పైన గుమ్మడికాయల లోడు ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. దీంతో అశోక్ లేలాండ్ వాహనాన్ని సీజ్ చేయడంతోపాటు గోవులను గోశాలకు తరలించారు. గోవులను అక్రమంగా తరలిస్తున్న వాహన డ్రైవర్ కాకినాడ జిల్లా పెద్దాపురం మండలం పులిమేర గ్రామానికి చెందిన నంబూరు గోపి, విశాఖ జిల్లా పాయకరావుపేట మండలం నామవరం గ్రామానికి చెందిన షేరాం అప్పలరాజు, ఈగల నాగేందర్ అలియాస్ నానిలు సంతోష్‌నగర్‌కు చెందిన మహమ్మద్ అజీమ్ ఖురేషితో కలిసి అక్రమంగా పశువులను గోవదశాలకు తరలిస్తున్నట్లు ఒప్పుకోవడంతో వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు.

పోలీసులు అదుపులోకి తీసుకున్న వాహనంలో ఉన్న గోవులు

గ్రూపులకు తావు ఇవ్వకుండా కలిసి పనిచేద్దాం
డిసిసి నూతన అధ్యక్షురాలు అంక్షరెడ్డి

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:

జిల్లాలో ఎలాంటి గ్రూపులకు తావు లేకుండా అందరినీ కలుపుకొని పార్టీని పటిష్టం చేయడానికి కృషి చేస్తానని డిసిసి నూతన అధ్యక్షురాలు తూంకుంట అంక్షరెడ్డి అన్నారు. డిసిసి ఓబీసీ సెల్ అధ్యక్షుడు, ఆర్టీఏ జిల్లా మెంబర్ డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని స్వగృహంలో నూతనంగా డిసిసి అధ్యక్షురాలుగా నియమితులైన అంక్షరెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కారించారు. అంతకు ముందు జిల్లా కేంద్రంలోని ముస్తాబాద్ చౌరస్తాలో గల స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి భారీ బైక్ ర్యాలీతో వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి నాయకుడు, కార్యకర్త సొంత ఎజెండా వదిలేసి ప్రతి ఒక్కరూ పార్టీ జెండా కింద పనిచేయాలని పిలుపునిచ్చారు. రాబోయే మున్సిపల్, జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడేలా ప్రతి ఒక్కరం సైనికుల్లా పని చేద్దామన్నారు. మాజీ సిఎం కెసిఆర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పెద్ద

మాట్లాడుతున్న డిసిసి నూతన అధ్యక్షురాలు అంక్షరెడ్డి

సంఖ్యలో గెలిపించుకొని జిల్లా పేరును నిలబెట్టామన్నారు. కెసిఆర్ నియోజకవర్గంలోనే బిఆర్ఎస్‌కు చుక్కలు చూపించామని సిద్దిపేటలో హరీష్‌రావుకు చుక్కలు చూపించడం పెద్ద పనికాదన్నారు. నామినేటేడ్ పోస్టుల భర్తీలో సీనియర్ నాయకులకు అధిక ప్రాధాన్యత నివ్వడం జరుగుతుందని కొత్త ఏడాదిలో నామినేటేడ్ పోస్టులు భర్తీచేసేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. నేను ఉరకడానికి సిద్దంగా ఉన్నానని ప్రతిపక్షాలను ఉరికించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు సిద్దంగా ఉండాలన్నారు. త్వరలోనే సిద్దిపేట నియోజకవర్గంలో పర్యటిస్తానని ఎలాంటి గ్రూపులకు తావు లేకుండా అందరిని కలుపుకొని పని చేస్తానని స్పష్టం చేశారు.డిసిసి ఓబీసీసెల్ చైర్మన్, జిల్లా ఆర్టీఏ సభ్యులు డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ తదితరులు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు సొప్పదండి చంద్రశేఖర్, గూడెటి శ్రీనివాస్, లక్కరసు ప్రభాకర్‌వర్మ, మంద పాండు, సదాశివా రెడ్డి, యాదగిరి, సీతాబాలు, బంక చిరంజీవి పాల్గొన్నారు.

భార్య హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

మెదక్ టౌన్ డిసెంబర్ 31 ప్రభాతవార్త : భార్య హత్య కేసులో నిందితుడికి జిల్లా ప్రిన్సిపాల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి నీలిమ జీవిత ఖైదుతోపాటు రూ. 10,000 జరిమానా విధించినట్లు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. వివరాల్లోకి వెళితే... దండు లక్ష్మి, భర్త సాయిలుకు నలుగురు కుమార్తెలు ఉన్నా. పెద్ద కుమార్తె నాగరాణిని వెంకటాయిపల్లి గ్రామం, తూప్రాన్ మండలానికి చెందిన ఊసంగళ్ల చంద్రంకు 23 సంవత్సరాల క్రితం వివాహం చేశారు. నాగరాణి-చంద్రంలకు ముగ్గురు ఆడ పిల్లలు. వివాహమైనప్పటి నుంచి చంద్రం భార్య నాగరాణితో డబ్బుల విషయమై తరచూ గొడవలు పడుతూ, శారీరకంగా మానసికంగా వేధించేవాడు. ఈ విషయమై పెద్దల సమక్షంలో అనేకసార్లు పంచాయితీలు జరిగినప్పటికీ, చంద్రం ప్రవర్తన మార్చుకోక, ఎప్పటికైనా నాగరాణిని చంపుతానని బెదిరించేవాడు. ఆగస్టు 27,2021 రాత్రి 9 గంటల సమయంలో డబ్బుల విషయంలో గొడవపడి నాగరాణిని కొట్టి, గొంతు పిసికాడు. తీవ్ర గాయాలైన నాగరాణిని చికిత్స నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కోసం ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ వైద్యులు పరిశీలించగా నాగరాణి మృతి చెందినట్లు నిర్ధారించారు.ఈ ఘటనపై తూప్రాన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు అందడంతో అప్పటి ఎస్ఐ సురేష్ కేసు నమోదు చేశారు. అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్‌లు స్వామిగౌడ్ ప్రస్తుత ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ రంగాకృష్ణ సాక్షులను కోర్టులో సమర్థవంతంగా ప్రవేశపెట్టారు. పూర్తి సాక్షాధారాలను పరిశీలించిన జిల్లా ప్రిన్సిపాల్ అండ్ డిస్ట్రిక్ట్ సెషన్స్ జడ్జి శ్రీమతి నీలిమ నిందితుడికి జీవిత ఖైదుతోపాటు రూ. 10 వేల జరిమానా విధించరాని జిల్లా ఎస్పీ తెలిపారు. కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెంకటేష్, లైజినింగ్ ఆఫీసర్ ఎస్ఐ విఠల్, కానిస్టేబుల్ రవీందర్ గౌడ్, సీడీఓ నాగరాజు సహకరించారు. కేసులో నిందితుడికి శిక్ష పడేందుకు కృషిచేసిన పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

గంజాయి మొక్కను పెంచిన వ్యక్తి అరెస్ట్

వివరాలు తెలుపుతున్న తొగుట సిఐ లతీఫ్

కొండపాక, డిసెంబరు 31, ప్రభాతవార్త : అద్దెకు ఉంటున్న ఇంట్లో గంజాయి మొక్కను పెంచి సేవిస్తున్న వ్యక్తిని కుకునూరుపల్లి పోలీసులు అరెస్ట్ చేసినట్లు తొగుట సిఐ లతీఫ్ తెలిపారు. బుధవారం ఆయన కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాస్‌తో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన ఎస్ కె రాకిబుల్ లకుడారం గ్రామంలో కొంత కాలంగా చిరబోయిన మంగవ్వకు చెందిన సింగిల్ రూం అద్దెకు తీసుకొని ఉంటూ కూలీపనులు చేసుకుంటు జీవనం సాగిస్తుండెవాడని తెలిపారు. గంజాయి తాగే అలవాటున్న రాకిబుల్ కొంత కాలం హైదరాబాద్ వెళ్లి గుర్తు తెలియని వ్యక్తి దగ్గర కొనుగోలుచేసి తాగేవాడన్నారు. ఈక్రమంలో అతనికి ప్రతిరోజు కూలీ పనులు దొరకకపోవడంతో గంజాయి కొనుగోలుకు డబ్బులు లేకపోవడంతో గతంలో కొనుగోలుచేసిన గంజాయిలోని విత్తనాలను అతను అద్దెకు ఉంటున్న ఇంటి వెనకల ఖాళీ స్థలంలో చల్లి దానినుండి వచ్చిన గంజాయిని 4 నెలల నుంచి తాగుతుండేవాని వివరించారు. 10రోజుల నుంచి సింగాటంలో పని ఉండగా అక్కడే ఉంటూ రెండు రోజులకు ఒకసారి వచ్చి చెట్టుకు నీరుపోసి వెళ్తుండేవాడని తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు కుకునూరుపల్లి పోలీసులు అతడి ఇంటికి వెళ్లి సాగుచేసిన గంజాయి మొక్కను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు అయన వివరించారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి మొక్క 140 గ్రాముల వరకు ఉంటుందని తెలిపారు. నేరస్తుడిని పట్టుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

వాహనం ఢీకొని వ్యక్తి మృతి

నర్సాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందిన సంఘటన నర్సాపూర్ మెదక్ ప్రధాన రోడ్డులోని రెడ్డిపల్లి సమీపంలో జరిగింది. ఎస్సై రంజిత్‌కుమార్‌రెడ్డి కథనం ప్రకారం... కౌడిపల్లి మండలం నాగ్సన్‌పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి మొగులయ్య(31) నర్సాపూర్‌లోని ఓ వైన్‌షాప్‌లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నట్లు తెలిపారు. మొగులయ్య ప్రతిరోజు ఉదయం 10 గంటలకు మోటార్ బైక్‌పై నాగ్సన్‌పల్లి నుంచి నర్సాపూర్‌లోని వైన్ షాప్‌కు వచ్చి పనిచేసి తిరిగి రాత్రి 10 గంటలకు ఇంటికి వెళ్లేవాడని తెలిపారు. రోజుమాదిరిగానే ఈనెల 30 మంగళవారం నర్సాపూర్‌లోని వైన్స్‌షాప్‌కు వచ్చి పనిలో ఉండగా రాత్రి 10 గంటలకు భార్య లావణ్య ఫోన్‌చేసి భర్తను వస్తున్నావా అని అడిగిందని షాప్‌లో ఇంకా పనిఉందని లేట్ అవుతుందని చెప్పాడన్నారు. 12 గంటలైనా భర్త ఇంటికి రాకపోయే సరికి భార్య ఫోన్ చేస్తే స్విచ్ ఆఫ్ వచ్చిందని తెలిపారు.31న బుధవారం ఉదయం మృతుడి భార్య లావణ్య మళ్లీ ఫోన్ చేయగా ఫోన్ వేరే వ్యక్తి లిఫ్ట్ చేసి నీ భర్త రెడ్డిపల్లి ఓ మెకానిక్ షాప్ వద్ద రక్త గాయాలతో పడి ఉన్నాడని చెప్పాడన్నారు. భార్య, కుటుంబ సభ్యులు వెంటనే సంఘటన స్థలానికి వచ్చిచూడగా మొగులయ్య రక్త గాయాలతో మృతి చెందినట్లు తెలిపారు. మొగులయ్య మృతదేహాన్ని నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మార్చురీ గదిలో ఉంచారు. భర్తను గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెంది ఉండవచ్చని భార్య లావణ్య అనుమానం వ్యక్తం చేశారు. లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రంజిత్ కుమార్‌రెడ్డి తెలిపారు.

రెండు డిసిఎం వ

సర్పంచ్ సొంతఖర్చులతో రోడ్డు మరమ్మతు

రోడ్డు గుంతలను పూడ్చివేయిస్తున్న సర్పంచ్ శిల్పనర్సింలు

కొండపాక, డిసెంబరు 31, ప్రభాతవార్త:
ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా తనవంతుగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సిహెచ్.శిల్పనరింలు అన్నారు. బుధవారం లకుడారం గ్రామ సర్పంచ్ తన సొంతఖర్చులతో రాజీవ్ రహదారి నుండి కాకులగడ్డ వరకు గుంతలుగుంతలుగా ఉన్న రోడ్డుపై మొరం పోయించి మరమ్మతు పనులను చేయించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, నాపై నమ్మకంతో నన్ను భారీ మోజార్టీతో గెలిపించిన ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి సేవ చేస్తానన్నారు. గ్రామ పంచాయతీలో నిధులు లేకపోయినప్పటికీ, ప్రజల ఇబ్బందులను గమనించి మరమ్మతు పనులు చేయించడం జరిగిందన్నారు. బస్సులు వచ్చిపోవడానికి, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు తిరుగడానికి కూడా చాలా ఇబ్బందులు కలుగుతున్నాయని తెలిపారు. గ్రామాభివృద్ధి కోసం గ్రామ ప్రజలందరి సహకారంతో ముందు కెళ్తానన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ యెల్లు శ్రీనివాస్‌రెడ్డి, వార్డు మెంబరు దేవి నర్సింలు, కానుగుల కర్ణాకర్, రాజకొండ భిక్షపతి, శ్రీనివాస్, సంతోష్‌గుప్తా, పల్లిపాటి కిషన్, లస్కరి రమేష్ పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో ఉండి సేవచేస్తా

ఉచిత తాగునీటి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్ సురేందర్‌రావు

కొండపాక, డిసెంబరు 31, ప్రభాతవార్త:
ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం గ్రామ ప్రజలకు ఉచిత మంచినీటి సౌకర్యం కల్పించినట్లు సర్పంచ్ బూర్గుల మానస సురేందర్‌రావు తెలిపారు. బుధవారం వెలికట్ట గ్రామ నూతన సర్పంచ్‌గా ఎన్నికైన తర్వాత బివైఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో ఎన్నికల ముందు చెప్పిన మాట ప్రకారం ఉచిత మంచినీటి కార్యక్రమాన్ని అమె ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఐదు సంవత్సరాలపాటు మంచినీటి వసతి ఉచితంగా కల్పించనున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి పని చేస్తానన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ అమ్ముల పర్వరాములు, నాయకులు పెరుగు తిరుపతి, కార్యదర్శి నర్సింలు, వార్డుసభ్యులు రాజు, శ్రావణిరాజు, బాబు, కావ్య, కరుణాకర్, బాస్కర్, ముత్యం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రామంతపూర్‌లో క్యాలెండర్ ఆవిష్కరణ

ఆయూష్ ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

పుల్‌కల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:
తెలంగాణ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆయూష్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం 2026 నూతన సంవత్సరం క్యాలెండర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని రామంతాపూర్‌లోని హోమియో మెడికల్ కళాశాలలో ఆయూష్ ఆదనపు సంచాలకులు డాక్టర్ ఎన్.లింగరాజు ఆవిష్కరించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సంఘటితంగా ఉద్యోగుల హక్కుల కోసం పనిచేయాలని లింగరాజు సూచించారు. కార్యక్రమంలో డాక్టర్లు విశ్వంబర్, నోమియా, కవిత, విజయచౌదరి, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎం.నర్సయ్య, జుట్టు ఉత్తరయ్య పాల్గొన్నారు.

రాజేష్ లాకప్ డెత్‌కు కారణమైన ఎస్ఐని తక్షణమే అరెస్టు చేయాలి

సైఫాబాద్, డిసెంబరు 31 ప్రభాతవార్త: కోదాడలో దళిత యువకుడు రాజేష్‌పై లాకప్ డెత్‌కు పాల్పడిన సబ్ ఇన్‌స్పెక్టర్‌ను తక్షణమే అరెస్టు చేయాలని, రాజేష్ మృతదేహానికి రీపోస్టుమార్టం చేయాలని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు, న్యాయవాది వడ్లమూరి కృష్ణస్వరూప్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల జీవిం చే హక్కును కాంగ్రెస్ ప్రభుత్వంలోని పోలీసులు కాలరాస్తున్నారని, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం నాడిక్కడ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వడ్లమూరి మాట్లాడుతూ దళితలపై దాడు లు జరుగుతున్నప్పటికి జాతీయ, రాష్ట్ర ఎస్సీ కమిషన్‌లు స్పందించడం లేదన్నారు. రాజేష్ మృతికి కారణమైన ఎస్ఐని సర్వీసెస్ నుంచి తొలగించాలని, రాజేష్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరిం చారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు నక్కా దేవేందర్, చొప్పరి సుబ్బారావు, కె.నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో ఆర్ఎస్.రెడ్డి,సంజీవరెడ్డిల సేవలు మరువలేనివి : డిఎం సుధాకర్ రావ్

కంటోన్మెంట్,డిసెంబర్ 31 ప్రభాతవార్త: ఆర్టీసీలో 36 సంవత్సరా ల పాటుక్రమశిక్షణతో విధులు నిర్వహించి పదవీ విరమణ చేస్తున్న ఉద్యోగులు సంస్థ మనుగడ కోసం ఎంతో కృషి చేశారని, వారిని ఆదర్శంగా తీసుకొని తోటి ఉద్యోగులు పనిచేయాలని కంటోన్మెంట్ డిపో మేనేజర్ సుధాకర్ రావ్ తెలిపారు. కంటోన్మెంట్ డిపోలో పనిచేస్తున్న కంట్రోలర్ ఆర్.ఎస్.రెడ్డి,డ్రైవర్ సంజీవరెడ్డిలు పదవీ విరమణ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన ప్రసంగిస్తూ ఆర్టీసీలో వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ శ్రీపతి క్రిష్ణ, ఎం.ఎఫ్. నరేశ్ కుమార్,ఏ.ఎం.ఎఫ్.శివరంజన్, డిపో నాయకులు చక్రవర్తి, నాగేశ్ పటేల్, మాజీ డిపో కార్యదర్శి బి.మల్లయ్య తదితరులు పాల్గొన్నా రు. ఈ సందర్భంగా ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగులు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఘనంగా సత్కరించారు.

ఎగ్జిబిషన్ సొసైటీ స్టాళ్ల కేటాయింపులో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి

మంత్రి శ్రీధర్‌బాబుకు ఎగ్జిబిషన్ స్టాల్ బాధితుల కమిటీ నేతలు వినతి

ముషీరాబాద్, డిసెంబర్ 31, ప్రభాతవార్త: ఎగ్జిబిషన్ సొసైటీ స్టాళ్ల కేటాయింపులో జరిగిన అక్రమాలపై విచార ణ జరిపించాలని ఎగ్జిబిషన్ స్టాల్ బాధితుల కమిటీ కన్వీనర్ సయ్యద్ అబ్రార్, తెలంగాణ జనసమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్‌లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం వారు మంత్రి శ్రీధర్‌బాబును కలసి వినతి పత్రం అందచేసి, ఎగ్జిబిషన్ సొసైటీలో జరుగుతున్న అక్రమాలను వివరించారు. సొసైటీ యాజమాన్యం ఏకపక్షంగా తమ ఇష్టారాజ్యంగా తమకు అనుకూలమైన వ్యక్తులకు వందల సంఖ్యలో స్టాళ్ల ను కేటాయించి, నిజమైన లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన మంత్రి సంబంధిత అధికారులతో మాట్లాడి, చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

వందశాతం ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పూర్తిచేయాలి

-సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.హైమావతి

గజ్వేల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియను వందశాతం పూర్తి చేయాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె.హైమావతి బిఎల్ఓలను ఆదేశించారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మున్సిపల్ కార్యాలయంలో ఎక్కడపడితే అక్కడ చెత్త కనబడడంతోపాటు మున్సిపల్ అధికారులు, సిబ్బంది కార్యాలయంలో అందుబాటులో లేకపోవడంతో మున్సిపల్ కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో ఆయా వార్డుల వారీగా బిల్‌కలెక్టర్లు, సూపర్వైజర్లు, సంబంధిత అధికారులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆయా వార్డుల వారీగా అధికారులు, సిబ్బంది ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణకు సంబంధించిన అన్ని పనులను ఫీల్డ్ స్థాయిలో ఇంటింటి తనిఖీలు చేపట్టి వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో ఓటు ఉన్నవారిపై దృష్టి సారించి ఒక్క ప్రాంతంలోనే ఓటుహక్కు కల్పించేలా చేయాలని ఆదేశించారు. ప్రతిరోజు చేసిన మ్యాపింగ్ వివరాలను కంప్యూటర్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియను యుద్ధప్రాతిపదికన పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బాలకృష్ణను కలెక్టర్ హైమావతి ఆదేశించారు.

మున్సిపాలిటీలో వార్డులు చిన్నాభిన్నమయ్యాయి: వార్డులను పెంపుపై కలెక్టర్‌కు వినతిచేసిన కళ్యాణ్ కార్ నర్సింగరావు...

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 20 వార్డులను కుదించి ఆర్‌అండ్‌ఆర్ ముంపు గ్రామాలను మున్సిపాలిటీలో కలపడంవల్ల పాతవార్డులు చిన్నాభిన్నం అయిపోయాయని గజ్వేల్ పట్టణానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్‌నాయకుడు కళ్యాణ్‌కార్ నర్సింగరావు జిల్లా కలెక్టర్ హైమావతి దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, గతంలో మున్సిపాలిటీలో 20వార్డులు ఉండేవని, వాటిని అదేవిధంగా ఉంచి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో నూతనంగా వార్డులను ఏర్పాటు చేయాలని అన్నారు. పరిపాలన సౌలభ్యంగా ఉండేలా, వార్డులు అభివృద్ధి జరిగేవిధంగా అధికారులు వార్డుల విభజనచేయాలి తప్ప, వార్డులన్నీ విచ్ఛిన్నం చేశారని వాపోయారు. ఈవిషయంపై జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని మరోసారి మున్సిపాలిటీ వార్డుల విభజనపై పునరాలోచించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. కార్యక్రమంలో జనసమితి కన్వీనర్ నీరుడి స్వామి, బొగ్గుల చందు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నూతన పోలీస్‌స్టేషన్లు, సబ్‌డివిజన్లు ఏర్పాటుచేయండి

-డిజిపి శివధర్‌రెడ్డిని కోరిన పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

నూతన పోలీస్‌స్టేషన్‌లు ఏర్పాటుచేయాలని కోరిన ఎమ్మెల్యే దృశ్యం

పటాన్‌చెరు, డిసెంబరు 31, ప్రభాతవార్త:
ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామికవాడగా పేరొంది, శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్‌చెరు నియోజకవర్గంలో నూతనంగా చేపడుతున్న పోలీస్ స్టేషన్ల విభజన ప్రక్రియను ప్రజల అవసరాలకు, అభిప్రాయాలకు అనుగుణంగా చేపట్టాలని కోరుతూ రాష్ట్ర డిజిపి శివధర్‌రెడ్డిని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి విజ్ఞప్తిచేశారు. బుధవారం హైదరాబాదులోని డిజిపి కార్యాలయంలో డిజిపి శివధర్‌రెడ్డితో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా పలు అంశాలను డిజిపి దృష్టికి తీసుకెళ్లారు. పటాన్‌చెరు పట్టణంలో జాతీయ రహదారికి ఆనుకొని ప్రజలందరికీ అనువుగా అధునాతన సౌకర్యాలతో ఇటీవల 40,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో డిఎస్పీ భవననిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామని, పనులు సైతం ప్రారంభమయ్యాయని తెలిపారు. నూతన భవనంలో పటాన్‌చెరు పేరుతో ఎసిపి కార్యాలయాన్ని ఏర్పాటుచేయాలని కోరారు. బొల్లారం డివిజన్‌ను పూర్తిగా అమీన్‌పూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోకి చేర్చారని, దీని మూలంగా స్థానికప్రజలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తే పరిస్థితులు ఏర్పడబోతున్నాయని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమల సైతం బొల్లారం పరిధిలో పనిచేస్తున్నాయని డిజిపి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే బొల్లారం పరిధిలో 17వేల చదరపు అడుగుల సామర్థ్యంతో నూతన పోలీస్‌స్టేషన్ భవననిర్మాణ పనులు సైతం కొనసాగుతున్నాయని తెలిపారు. బొల్లారం పరిధిలోని పోలీస్‌స్టేషన్‌ను యథావిధిగా కొనసాగించాలని కోరారు. పటాన్‌చెరు కేంద్రంగా పనిచేసిన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ విభజన ప్రక్రియలో ఇస్నాపూర్ పరిధిలోకి వెళ్లడం జరిగిందని, పటాన్‌చెరు కేంద్రంగా నూతన ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన డిజిపి శివధర్ రెడ్డి త్వరలోనే ఇందుకు సంబంధించి సానుకూల నిర్ణయాలు తీసుకోవడంతోపాటు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

ఒలింపియాడ్, ఐఐటి ర్యాంకర్స్‌కు మెడల్స్

విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న దృశ్యం

సదాశివపేట, డిసెంబరు 31, ప్రభాతవార్త:
బుధవారం సదశివపేటలోని జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో జరిగిన కార్యక్రమంలో నవంబర్ నెలలో జరిగిన ఒలింపియాడ్ టెస్ట్‌లో విజేతలకు ప్రముఖ న్యూరో సర్జన్ డా.రవీంద్రనాథ్ గోటేటి మెడల్స్, ప్రశంసాపత్రాలు అందజేశారు. విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యసించినప్పుడు మాత్రమే అత్యున్నత స్థానానికి ఎదుగుతారని దానికోసం పక్కా ప్రణాళికతో చదవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్‌చైర్మన్ కూచి శ్రీనివాస్, సెక్రటరీ, పోల వెంకటేశం, కరస్పాండెంట్ రఘువర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ అమరేందర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ప్రీతి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

వార్డుల విభజనలో అన్యాయం

-మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన మన్నె వెంకటేష్



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మన్నె వెంకటేష్

గజ్వేల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:
గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో వార్డుల విభజనలో ప్రజ్ఞాపూర్‌కు అన్యాయం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మన్నె వెంకటేష్ పేర్కొన్నారు. బుధవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ బాలకృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వార్డుల విభజనలో ప్రజ్ఞాపూర్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని అభ్యంతరం వ్యక్తం చేశారు. గతంలో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో 20 వార్డులు ఉండగా కొత్తగా మల్లన్నసాగర్ ముంపు గ్రామాలు మున్సిపాలిటీలో విలీనం కావడంతో విస్తరణ పెరిగిందన్నారు. అందులో భాగంగానే ఆర్‌అండ్‌ఆర్ కాలనీ ఓటరు లిస్ట్ ప్రకారం 15వేల ఓటర్లు ఉండగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ఓటర్లు 33,064 ఉన్నారని, మొత్తం కలిపి 48064 ఓటర్లు ఉండడంతో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో అధికారులు 30వార్డులు చేయాల్సి వుండగా 20వార్డులకే పరిమితం చేయడం సరైందికాదని అన్నారు. వెంటనే మున్సిపల్ కమిషనర్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వార్డులసమస్యను సానుకూలంగా పరిష్కరించాలని, లేకపోతే అన్నిపార్టీల నాయకులను కలుపుకొని, గ్రామపెద్దలతో కలిసి పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మెతుకు సాయి బాబా, సాయిని మహేష్, మర్రి స్వామి, మెతుకు కరుణాకర్, చిట్టాపురం దుర్గేశ్, దార కృష్ణమూర్తి, కాటు కళ్యాణ్, రాజుయాదవ్, మాసుల బాబా తదితరులు పాల్గొన్నారు.

శేష జీవితాన్ని ఆనందంగా గడపాలి

-గజ్వేల్ ఎసిపి నరసింహులు

ఉమ్మారెడ్డి దంపతులను సన్మానిస్తున్న గజ్వేల్ ఎసిపి నరసింహులు

గజ్వేల్ టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త:
గజ్వేల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కాసుల ఉమ్మారెడ్డి 36 సంవత్సరాల సర్వీస్ పూర్తిచేసుకొని పదవీవిరమణ పొందుతున్న సందర్భంగా బుధవారం పట్టణంలోని పిఎన్ఆర్‌గార్డెన్‌లో వీడ్కోలుకార్యక్రమాన్ని నిర్వహించగా ముఖ్యఅతిథిగా గజ్వేల్ ఎసిపి నరసింహులు పాల్గొని ఉమ్మారెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి మొమెంటో అందజేశారు. ఈ సందర్భంగా ఎసిపి నరసింహులు మాట్లాడుతూ పోలీస్‌శాఖలో సుదీర్ఘంగా విధులు నిర్వహించి ఆరోగ్యంగా రిటైర్ అవుతున్న ఉమ్మారెడ్డి కుటుంబసభ్యులతో ఆనందంగా గడపాలని అన్నారు. ఉద్యోగ నిర్వహణలో అంకితభావంతో పనిచేసి అందరి మన్ననలను పొందినారని కొనియాడారు. పోలీసు రిటైర్‌మెంట్ కేవలం తన వృత్తికే కానీ తన వ్యక్తిత్వానికి కాదని అన్నారు. విధినిర్వహణలో భార్య, పిల్లలకు దూరంగా ఉండి విధులు నిర్వహిస్తారని, పదవీవిరమణ చేసిన పోలీసులు ఇకపై కుటుంబసభ్యులతో ఆనందంగా వారి శేషజీవితాన్ని ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గజ్వేల్ సిఐ రవికుమార్, అదనపు సిఐ ముత్యంరాజు, ట్రాఫిక్ సిఐ మురళి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పటాన్‌చెరు కేంద్రంగానే కార్యకలాపాలు

-జిహెచ్ఎంసి కమిషనర్‌ను కోరిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే దృశ్యం

పటాన్‌చెరు, డిసెంబరు 31, ప్రభాతవార్త:
దశాబ్దాల చరిత్రతో పాటు నియోజకవర్గ కేంద్రంగా కలిగిన పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి పటాన్‌చెరు సర్కిల్ కార్యాలయాన్ని స్థానికంగానే కొనసాగించాలని, లేనిపక్షంలో ప్రజలతోపాటు పాలనాపరంగా తీవ్ర ఇబ్బందులు నెలకొంటాయని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్‌ను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. బుధవారం హైదరాబాదులోని బల్దియా ప్రధాన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్‌తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు. బల్దియా పునర్విభజన ప్రక్రియలో భాగంగా పటాన్‌చెరు కేంద్రంగా ఏర్పాటుచేసిన బల్దియా సర్కిల్ కార్యాలయాన్ని ఇటీవల పరిపాలన సౌలభ్యం పేరుతో తెల్లాపూర్ పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలోకి మార్చారని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. సర్కిల్ కార్యాలయాన్ని తెల్లాపూర్‌కి మార్చడం ద్వారా పరిపాలనాపరంగా ఇబ్బందులతోపాటు పటాన్‌చెరు, జెపి కాలనీ, ముత్తంగి డివిజన్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని పేర్కొన్నారు. తక్షణమే పటాన్‌చెరు కేంద్రంగా సర్కిల్ కార్యకలాపాలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేయాలని కమిషనర్ కర్ణన్‌ను ఎమ్మెల్యే జిఎంఆర్ కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన కమిషనర్, ప్రజలకు మెరుగైన పరిపాలన సేవలు అందించడమే తమ లక్ష్యమని, అతి త్వరలో పటాన్‌చెరు కేంద్రంగానే సర్కిల్ కార్యకలాపాలు కొనసాగుతాయని తెలిపారు.

అశోక్‌రెడ్డిని సన్మానించిన కొమరవెల్లి సుధాకర్‌గుప్త

అశోక్‌రెడ్డిని సన్మానిస్తున్న సుధాకర్‌గుప్త

గజ్వేల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:
ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన అశోక్‌రెడ్డిని బుధవారం గజ్వేల్ పట్టణంలో స్థానిక ఆర్యవైశ్య సంఘం నాయకుడు కొమరవెల్లి సుధాకర్‌గుప్త శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుధాకర్‌గుప్త మాట్లాడుతూ సమాజ సేవకుడు, న్యాయవాది అశోక్‌రెడ్డి పిడిచెడ్ సర్పంచ్‌గా గెలువడం అభినందనీయమన్నారు. అలాగే గజ్వేల్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ శ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన సంవత్సరంలో మంచి ఫలితాలు సాధించాలి

సదాశివపేట, డిసెంబరు 31, ప్రభాతవార్త:
సదాశివపేటలోని శాంతినికేతన్ విద్యాలయంలో 2025 ఆంగ్లసంవత్సరాన్ని ముగించుకొని 2026వ నూతన ఆంగ్లసంవత్సరంలో రేపటినుండి అడుగుపెట్టబోతున్న సందర్భంగా పాఠశాల విద్యార్థులు 2026 ఆకారంలో కూర్చుని నూతన ఆంగ్లసంవత్సరానికి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల ప్రిన్సిపాల్ మాలి పటేల్ అరవిందశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు మంచివిద్యను అభ్యసించి ఉత్తమపౌరులుగా ఎదిగి 2026 అన్నిపరీక్షలలో మంచిఫలితాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గీతంలో రక్తదాన శిబిరం

-ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో నిర్వహణ

పటాన్‌చెరు, డిసెంబరు, 31, ప్రభాతవార్త:
గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని జాతీయ సేవాపథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో బుధవారం (31122025న) రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ సెంటర్ సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఎన్ఎస్ఎస్ అధ్యాపక, విద్యార్థి సమన్వయకర్తలతో కలిసి, గీతం హైదరాబాదు రెసిడెంట్ డైరెక్టర్ డివివిఎస్ఆర్ వర్మ ఈశిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దాదాపు 140మంది విద్యార్థి స్వచ్ఛంద సేవకులు ఈశిబిరంలో ఉత్సాహంగా పాల్గొని, రక్తదానంచేశారు. దాతలకు ఎన్టీఆర్ ట్రస్టు ప్రశంసాపత్రాలను ప్రదానం చేయడంతోపాటు రిఫ్రెష్‌మెంట్లను కూడా అందజేసింది. ఇటువంటి నిస్వార్థచర్యలు ప్రాణాలను కాపాడటమే కాకుండా ఇతరులు ముందుకొచ్చి సమాజహితానికి దోహదపడేలా ప్రేరేపిస్తాయని నిర్వాహకులు విద్యార్థుల దాతృత్వాన్ని ప్రశంసించారు. రక్తదానం నిజంగా ప్రాణదానం వంటిదని, ఇది వ్యక్తులను, సమాజాన్ని బలోపేతం చేసే ఒక నిస్వార్థమైన చర్యగా వారు అభివర్ణించారు.

సర్కార్ బడుల్లో నూతన సంవత్సర వేడుకలు

ఉన్నత పాఠశాలలో 2026 ఆకారంలో కూర్చున్న విద్యార్థులు

పాపన్నపేట, డిసెంబరు 31, ప్రభాతవార్త:
మండల పరిధిలోని సర్కార్ బడుల్లో బుధవారం ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలల్లో కేక్‌లు కోసి, పరస్పరం నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులతో పాఠశాలప్రాంగణం సుందరంగా అలంకరించారు. పాపన్నపేట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు 2026 ఆకారంలో కూర్చొని, నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలి

నూతన సంవత్సర ఆకారంలో విద్యార్థులు

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 31, ప్రభాతవార్త:
నూతన సంవత్సరంలో విద్యార్థులు క్రమశిక్షణ, లక్ష్యం, కష్టపడి చదివే అలవరుచుకొని ప్రతి రోజు ఒక చిన్న విజయాన్ని నమోదు చేసుకుంటూ ముందుకు సాగాలని స్కూల్ డైరెక్టర్ సి.హెచ్.సత్యం సూచించారు. జిల్లా కేంద్రంలోని భారత్‌నగర్ శ్రీవాణి స్కూల్‌లో బుధవారం నూతన సంవత్సర కార్యక్రమాన్ని నిర్వహించారు. పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నప్రయత్నాలే పెద్దవిజయాలకు పునాది అవుతాయన్నారు. విద్యతోపాటు మంచి విలువలను అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలన్నారు. కొత్తయేడాదిలో విద్యార్థులు మంచిర్యాంకులు సాధించి ఉత్తమపౌరులుగా ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పదిపైసల నాణేలతో 2026 అద్భుత చిత్రం

ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

ప్రభుత్వ సలహాదారును కలిసిన కాంగ్రెస్ నేతలు

సిద్దిపేట అర్బన్, డిసెంబరు 31, ప్రభాతవార్త: ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డిని టిపిసిసి సభ్యులు, బిఎస్‌ఆర్‌కెఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దరిపల్లి చంద్రం బుధవారం హైదారాబాద్‌లోని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని వేం నరేందర్‌రెడ్డి సూచించినట్లు దరిపల్లి చంద్రం తెలిపారు. అలాగే జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం సైనికుల్లా పని చేయాలని సూచించారని చెప్పారు. మున్సిపల్ ఎన్నికలతో పాటు జడ్పీటిసి, ఎంపిటిసి ఎన్నికల్లో సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసేలా తమ వంతు కృషి చేస్తామని ఆయన వేం నరేందర్‌రెడ్డికి విన్నవించారు. ఆయన వెంట పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఉపసర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా నాగరాజు

దౌల్తాబాద్, డిసెంబరు 31 (ప్రభాతవార్త): ఉప సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడిగా తిర్మలాపూర్ ఉపసర్పంచ్ గడ్డం నాగరాజును బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా రామగౌని నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షులుగా శ్యామవ్వ, గణేష్, కోశాధికారిగా సాయి, కార్యదర్శులుగా ప్రవంతి జ్ఞానరాజ్, దొడ్డి ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులుగా కావేటి బాబు, వేంపల్లి కుమార్, రేవతి రాజశేఖర్, పఠాన్ రోక్య, కొంగరి రాజు, జంగపల్లి నర్సింలు, పోతుగంటి రాజు, తొడంగి కరుణాకర్, అబ్రమైన పద్మ ఎల్లం, పెద్దొల కవిత ఎల్లం, నర్సింలు, ఆది బాలకృష్ణ, పిట్ల రాములు, మస్కూరి శ్రీశైలం, దీపికా మధు, పంచమి రాజు, లంబాడి చాందియాలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం అధ్యక్షుడు గడ్డం రాజు మాట్లాడుతూ ఉపసర్పంచ్‌ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

మున్సిపల్‌లోని వార్డుల సంఖ్యను పెంచాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతి పత్రం అందిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 31, ప్రభాతవార్త: పట్టణంలో పెరిగిన జనాభాకు అనుగుణంగా వార్డులను పెంచాలనికోరుతూ బుధవారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్ తాటి మల్లిఖార్జున్‌గౌడ్‌కు బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సిపల్‌లోని వార్డుల విభజన సరిగాలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఒకే కాలనీలో రెండు మూడు వార్డులు ఉండడం వల్ల కౌన్సిలర్‌గా ఎన్నికైన ప్రజా ప్రజాప్రతినిధులు వార్డులు అభివృద్ధి చేయడానికి కష్టాలు పడుతున్నట్టు తెలుస్తుందన్నారు. ఒక కాలనీలో ఒక వార్డు ఉంటే ఆ కాలనీ అభివృద్ధి జరిగే అవకాశాలు ఎక్కువ ఉంటాయని, అందుకోసమే ఒక కాలనీ లో ఓకే వార్డు ఉండే విధంగా చూడాలని ఇచ్చిన వినతి పత్రంలో వివరించామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జునరెడ్డి, పార్టీ నాయకులు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ బొజ్జ హరీష్, పార్టీ సీనియర్ నాయకులు మల్కి రెడ్డి మోహన్‌రెడ్డి, యాస శ్రీనివాస్, పట్టణ యూత్ విభాగం అధ్యక్షులు మేకల వికాస్‌యాదవ్‌తో పాటు తదితరులు ఉన్నారు.

ముగిసిన హరేరామ నామ సప్తాహం

ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న పండితులు, ఆశ్రమ నిర్వాహకులు

మర్కుక్, డిసెంబరు 31 (ప్రభాతవార్త): మండల పరిధిలోని పాండురంగ ఆశ్రమంలో రెండు అద్భుతమైన కార్యక్రమాలు బుధవారం సంపన్నంగా జరిగాయి. ఒవైపు హరే రామ నామ సప్తాహం ముగింపు ఉత్సవాలు జరగగా మరోవైపు మెదక్ జిల్లా శివ్వంపేటకు చెందిన విఖ్యాత శాస్త్ర సంస్కృత పండితులు శాస్త్రుల విశ్వనాథశాస్త్రి శతజయంతి సభ శాస్త్ర చర్చ సభక్తికంగా జరిగాయి. ఉదయం సర్వ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనగా హరే రామ సప్తాహ ముగింపు కార్యక్రమం జరిగింది. 82 ఏళ్ల వయస్సులోనూ అద్భుతంగా సప్తహాలు నిర్వహిస్తున్న సర్వ లక్ష్మమ్మను ఈ సందర్భంగా కొనియాడారు. శతకోటి హరే రామ నామ జపం పూర్తయిన నేపథ్యంలో శారద త్రిశతకోటి (356 కోట్ల) హరే రామ మహా మంత్రాన్ని చేయాలని పాండురంగ ఆశ్రమం ఈ సందర్భంగా సంకల్పించింది. ప్రతి సంవత్సరం ఆశ్రమ వార్షికోత్సవం సందర్భంగా అవధూతేంద్ర స్వామి శిష్య బృందంతో సప్తాహం నిర్వహిస్తానని వాసుదేవ ద్వానాల మధ్య ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పురాణం మహేశ్వరశర్మ, శాస్త్రుల వెంకటేశ్వరశర్మ, దేవదత్తశర్మ, దర్శనంశర్మ, గౌరిభట్ల సత్యనారాయణ శర్మ, పాటు ఆశ్రమ భక్తులు, శాస్త్రి శిష్యులు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మర్కుక్, డిసెంబరు 31 (ప్రభాతవార్త): పిఆర్‌టియు మండల అధ్యక్ష, కార్యదర్శులు రేబల్లి శ్రీనివాస్‌రావు, తుమ్మ కుమార్ ఆధ్వర్యంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎంఈవో వెంకటరాములు సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల ఉపాధ్యాయులకు క్యాలెండర్లను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ 2026 నూతన సంవత్సరంలో ఉపాధ్యాయ సమస్యలు సిపిఎస్ రద్దు జరిగి ఓపిఎస్ దిశగా ఈ నూతన సంవత్సరం ఫలితాలు ఇవ్వాలని అన్నారు. ప్రధానంగా ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇస్తూ పార్లమెంట్‌లో చట్టం తేవాలని, పెండింగ్‌లో ఉన్న బిల్లులను క్లియరెన్స్ వచ్చే విధంగా పిఆర్‌సి మరియు పెండింగ్‌లో ఉన్న ఐదు డిఏల సాధన సంవత్సరంగా ఈ సంవత్సరం చరిత్రలో నిలిచిపోవాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు అసోసియేట్ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, నర్సింలు, షాబుద్దీన్, మహిళా అసోసియేట్ అధ్యక్షురాలు రజిత, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదిరెడ్డి, గణేష్, మండల సీనియర్ నాయకులు లయన్ రమణారావు, జగన్నాథం, వైవిఎన్ రెడ్డి, బ్రహ్మయ్య, వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పిఆర్‌టియు నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

రోడ్లు అధ్వానం.. మరమ్మతులు చేయాలి

బిజెపి పట్టణ అధ్యక్షుడు శంకర్‌బాబు

హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 31, ప్రభాతవార్త

పట్టణంలోని సబ్ స్టేషన్ వద్ద హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారిలో ఉన్న పెద్ద, పెద్ద గుంతలను అధికారులు వెంటనే పూడ్చి వేయాలని బిజెపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు డిమాండ్‌చేశారు. గురువారం పార్టీ నాయకులతో కలిసి రోడ్డుపై ఉన్న గుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రహదారిలో నిత్యం రద్దీగా వాహనాలు నడుస్థాయని, అయితే ఈ దారిలో వాహనాలు నడిపే వాహనదారులు నరకయాతన పడుతుండగా కొత్తగా ఈ దారిలో వచ్చేవారు అందులో పడి గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 3 నెలల క్రితం భారీ వర్షాలకు రహదారిపై పెద్ద గుంతలు పడి, వాహనదారులు ఇక్కట్లు పడుతున్నారని ఆర్ అండ్ బి అధికారుల నిరక్ష్యం వల్ల అనేక మంది వాహనదారుల వాహనాలు పాడై మెకానిక్ షెడ్‌కు పోవడంతో పాటు ఎంతో మందికి గాయాలయ్యాయన్నారు. ఎమ్మెల్యే, మంత్రి పొన్నం ప్రభాకర్ నిత్యం హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే మార్గంలోనే గుంతలు ఉన్నాయని, మంత్రికి వాహనదారుల ఇక్కట్లు కనిపిస్తాలేవా అని ప్రశ్నించారు. 4 వరుసల రహదారి మంజూరైందని ప్రభుత్వం చెప్పిన పనుల్లో పురోగతి లేదని విమర్శించారు. వెంటనే నిత్యం రాకపోకలు సాగే రహదారి మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హుస్నాబాద్ ప్రజలందరితో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు కవ్వ వేణు గోపాల్‌రెడ్డి, రాంప్రసాద్, రాజేందర్‌చారీ, వరియోగుల అనంతస్వామి ఉన్నారు.

గుంతలు పడిన రోడ్డును పరిశీలిస్తున్న నాయకులు

పదవి విరణమపొందిన రవికుమార్‌ను సన్మానిస్తున్న అధికారులు

పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడికి సన్మానం

అల్లాదుర్గం, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని బాలికల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు రవికుమార్‌ను బుధవారం అధికారులు సన్మానించి వీడ్కోలు పలికారు. కార్యక్రమంలో ఎంపిడిఓ వేద ప్రకాష్‌రరెడ్డి, ఉప సర్పంచ్ కళాయి పాండు, ఏఏపిసి చైర్మన్ శ్రీభాగ్య, ముస్లాపూర్ హెచ్ఎం రమేష్, కళాశాల ప్రిన్సిపాల్ సత్తయ్య, పిఆర్‌టియు అధ్యక్షులు జనార్ధన్, ప్రధాన కార్యదర్శి రంజానాయక్, తపస్ అధ్యక్షుడు గురుచరణం, టిపిటిఫ్ సంజీవయ్య, ఉపాధ్యాయులు సత్యనారరాయణ, కిష్టయ్య, నాగరాజు, వీరన్న, నరేష్, నామ్య మనోహర్, నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ ఎస్ఐ దీప్తి

ఈత మొక్కను నాటుతున్న ఎక్సైజ్ ఎస్ఐ దీప్తి

గజ్వేల్, డిసెంబరు 31 (ప్రభాతవార్త): గజ్వేల్ మండలం దాతర్‌పల్లి గ్రామ శివారులో గౌడ ఐక్య సాధన సమితి అధికార ప్రతినిధి నర్సింహాగౌడ్‌కు చెందిన వ్యవసాయ భూమిలో బుధవారం గజ్వేల్ ఎక్సైజ్ ఎస్ఐ దీప్తి, గౌడ ఐక్య సాధన రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు మానసగౌడ్‌లు ఈత మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ దీప్తి మాట్లాడుతూ ఈత చెట్ల పెంపకం గౌడ కులస్తులకు ఆర్థికంగా దోహదపడుతుందన్నారు. ఈత చెట్లు ఆర్థిక లాభదాయకమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా ఎంతో దోహదపడతాయని, ఈత చెట్ల ద్వారా వచ్చే కల్లు ఆరోగ్యానికి మేలు కలిగిస్తుందన్నారు. ఈత చెట్ల పెంపకం వల్ల దీర్ఘకాలిక ఆదాయ వనరులు ఏర్పడతాయన్నారు. ఒక్కసారి ఈత మొక్కలను నాటితే మూడు సంవత్సరాల తర్వాత ఈత కల్లు ఇస్తుందని, ఈత చెట్ల పెంపకానికి ప్రభుత్వ సహకారం కూడా ఉంటుందన్నారు. దాతర్‌పల్లి గ్రామ శివారులో పంజాల నర్సింహాగౌడ్ ఈత మొక్కలను నాటడం అభినందనీయమన్నారు. ఈతచెట్ల పెంపకాన్ని అన్ని గ్రామాల్లో విస్తరించాల్సిన అవసరం ఉందని, ప్రభుత్వ భూములు, రహదారి పక్కన ఉన్న స్థలాలు, చెరువు కట్టలపై ఈత చెట్లను నాటితే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐలు సాయి, శివ, దాతర్‌పల్లి గ్రామ సర్పంచ్ బాసు దివ్య రాజ్‌కుమార్, ఉపసర్పంచ్ బారు నాగలక్ష్మి అరవింద్, మల్లికార్జున్, సత్యనారాయణ, పల్లెపహాడ్ అశోక్‌గౌడ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి విరాళం

చౌటకూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని బొమ్మారెడ్డిగూడెంలో శ్రీ ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి బుధవారం టిఆర్‌జి నాయక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50వేల రూపాయల విరాళాన్ని అందచేశారు. జైపాల్‌నాయక్ విజయం సాధిస్తే హనుమాన్ ఆలయ నిర్మాణ బాధ్యతలు తీసుకుంటానని ఎన్నికల సందర్భంగా చేసిన హామి మేరకు టిఆరర్‌జి నాయక్ సర్పంచ్ జైపాల్‌నాయక్‌తో కలసి ఆలయ నిర్మాణానికి విరాళాన్ని అందచేశారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రజనీగోపాల్, విశ్రాంత ఏటిఓ గోపాల్ నాయక్, రవీందర్ నాయక్, మాజీ ఎంపిటిసి సభ్యులు కోల సుదర్శన్, వార్డు సభ్యులు గోపాల్, సుభాష్, నాయకులు శ్రీనివాస్ ముదిరాజ్, మాజీ సర్పంచ్ కుమ్మరి సాయలు, మాజీ ఉప సర్పంచ్ బొమ్మరాజుఉ అంజయ్య, శివాజీ నాయక్, ప్రవీణ్, కిట్టు తదితరులు పాల్గొన్నారు.

వాహనదారులకు కౌన్సిలింగ్ ఇస్తున్న ట్రాఫిక్ సిఐ మురళి

మద్యం తాగి వాహనాలు నడిపినవారికి కౌన్సిలింగ్

గజ్వేల్ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త): పట్టణంలో మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 25 మందికి బుధవారం గజ్వేల్ ట్రాఫిక్ సిఐ మురళి పోలీస్‌స్టేషన్‌లో కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మురళి మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడుపుతూ ఏదైనా ప్రమాదం జరిగితే కుటుంబాలకు తీరని నష్టం జరుగుతుందని, మీరు మీ కుటుంబసభ్యులను దృష్టిలో ఉంచుకొని వాహనాలు నడపాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో మొదటిసారి పట్టుబడితే రూ.10వేలు జరిమానా ఉంటుందని, రెండవసారి రూ.15వేలు జరిమానా ఆరు నెలల జైలు శిక్ష కోర్టులో విధించడం జరుగుతుందన్నారు. అలాగే ఆరు నెలల పాటు డ్రైవింగ్ లైసెన్స్ సస్పెండ్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్, ఏఎస్ఐ జగదీశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

9 మందికి రూ.90వేల జరిమానా

మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడిన 9 మందిని బుధవారం గజ్వేల్ జ్యుడీషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ స్వాతిగౌడ్ ముందు హాజరు పరచగా విచారణ జరిపి రూ.90 వేల జరిమానా విధించడం జరిగిందని ట్రాఫిక్ సిఐ మురళి తెలిపారు.

శివంటపే జడ్పీహెచ్ఎస్‌లో మాక్ పార్లమెంట్

చౌటకూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త: మండల పరిధిలోని శివంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మాక్ పార్లమెంట్‌ను సాంఘీక శాస్త్రం ఉపాధ్యాయులు రాములు, సునీతబాయిల పర్యవేక్షణలో చేపట్టారు. విద్యార్థులలో ప్రజాస్వామ్యం విలువలు, నాయకత్వం లక్షణాలు పెంపొందిచడానికి మాక్ పార్లమెంట్ ఎంతగానో దోహదపడుతుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. పిఎంశ్రీ కింద ఎంపికైన శివంపేట జడ్పీహెచ్ఎస్‌లో ఇప్పటికే వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు వేదశ్రీ గుర్తు చేశారు. కార్యక్రమంలో భాగంగా స్పీకర్‌గా భార్గవి, ప్రధాన మంత్రిగా నితిన్, ప్రెసిడెంట్‌గా మౌనిక, ప్రతిపక్ష నేతగా సోఫిలు వ్యవహరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఖదీర్, సాతం రాములు, వీరేశం, స్వప్న, శ్రీదేవి, నాగశ్రీ, మజీద్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐ శ్రీధర్‌రెడ్డికి ఘన సన్మానం

హత్నూర, డిసెంబరు 31 ప్రభాతవార్త : హత్నూర మండలం నవాబుపేట్ గ్రామ పంచాయతీ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు బుధవారం హత్నూర పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజల సమస్యలపై ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి అందిస్తున్న సేవలను గుర్తించి సన్మానం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో నవాబుపేట్ గ్రామ సర్పంచ్ ఎరుకలి బుచ్చయ్య, ఉపసర్పంచ్ జక్కుల బాబయ్యతో పాటు పలువురు వార్డు సభ్యులు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీధర్ రెడ్డికి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. గ్రామాభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ సహకారం ఎంతో కీలకమని, ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ శ్రీధర్ రెడ్డి సేవలు అభినందనీయమని సర్పంచ్ ఎరుకలి బుచ్చయ్య పేర్కొన్నారు. భవిష్యత్తులో గ్రామంలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎస్ఐ శ్రీధర్‌రెడ్డి ప్రజాప్రతినిధులు, గ్రామస్తుల సహకారంతోనే శాంతి భద్రతలు సమర్థవంతంగా అమలు చేయగలమని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు తలెత్తినా ప్రజలు నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ సన్మాన కార్యక్రమం గ్రామస్తుల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత బలపరిచిందని పలువురు అభిప్రాయపడ్డారు

ఎస్ఐ శ్రీధర్‌రెడ్డినీ సన్మానిస్తున్న దృశ్యం

గుమ్మడిదలలో కోతుల బెడద.. పట్టుకునేందుకు చర్యలు

గుమ్మడిదల డిసెంబరు 30 ప్రభాతవార్త

గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో కోతుల బెడదకు చర్యలు చేపట్టారు. సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ నేత చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి సొంత నిధులతో కోతులను పట్టుకునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో కొన్ని సంవత్సరాలుగా కోతుల సమస్య తీవ్రంగా మారింది. మహిళలు, వృద్ధులు, పిల్లలు రోడ్లపై నడవాలంటే భయపడే పరిస్థితి నెలకొంది. ఇళ్లపైకి కోతులు ఎక్కడం, వస్తువులు పాడుచేయడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యపై మున్సిపాలిటీ కేంద్రానికి చెందిన పలువురు మహిళలు చిమ్ముల గోవర్ధన్‌రెడ్డిని కలిసి తమ సమస్యను వెల్లడించి పరిష్కారం చేయాలని కోరారు. వారి విజ్ఞప్తికి స్పందించిన గోవర్ధన్‌రెడ్డి సిజిఆర్ ట్రస్ట్ ద్వారా నిధులతో కోతులు పట్టేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. మంగళవారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలోని ఎల్లమ్మ దేవాలయం వద్ద కోతులను పట్టించి, సురక్షితమైన అడవి ప్రాంతంలో విడిచిపెట్టే చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలకు అడవి ప్రాంతం సమీపంలో ఉండడం వల్లే ఈ సమస్య ఎక్కువగా ఉత్పన్నమవుతుందని, ప్రజల భద్రత దృష్ట్యా ఈ చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. భవిష్యత్తులోనూ ట్రస్ట్ ద్వారా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. సిజిఆర్ సేవలను అభినందిస్తూ మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కుమార్‌గౌడ్, రాజశేఖర్, కొండల్ రెడ్డి, మొగులయ్య, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, వాసుదేవ రెడ్డి, సూర్యనారాయణ, జయపాల్‌రెడ్డి, కరుణాకర్‌గౌడ్, నర్సింలు, ఏ.కృష్ణ, చంద్రారెడ్డి, నరసింహారెడ్డి, బిక్షపతి, షాదుల్లా, బాబు, మురళి, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కోతుల పట్టుకునేందుకు బోనులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మెదక్ ఎంపి రఘునందన్‌రావు

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

గజ్వేల్ టౌన్, డిసెంబరు 31 (ప్రభాతవార్త): కెవిబి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్‌రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, టెలికాం బోర్డు మెంబర్ కమ్మరి శ్రీను, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు దేవులపల్లి మనోహర్ యాదవ్, సిద్దిపేట జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నత్తి శివకుమార్, దిశా కమిటీ సభ్యులు రవీందర్‌రెడ్డి, నాయకులు నలగామ శ్రీనివాస్, పబ్బ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు నూతన సంవత్సర వేడుకలు

ముందస్తు నూతన సంవత్సర వేడుకల దృశ్యం

హుస్నాబాద్ రూరల్, డిసెంబరు 31, ప్రభాతవార్త : హుస్నాబాద్‌లోని అపోలో ఒకేషనల్ జూనియర్ కళాశాలలో బుధవారం ముందస్తుగా నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నట్లు ప్రిన్సిపాల్ వేముల గణేష్ తెలిపారు. ఈ వేడుకల్లో విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్ గణేష్ మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోని ఆ లక్ష్యాన్ని చేరుకుని మంచి మార్కులు తెచ్చుకుని, మంచి ఉద్యోగం సంపాదించి, తల్లిదండ్రులతో పాటు కళాశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

తాత్కాలిక భవనంలోకి ఎక్సైజ్ స్టేషన్

ఎక్సైజ్ స్టేషన్ తాత్కాలిక భవనం

హుస్నాబాద్‌టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలు, సిద్దిపేట ఎక్సైజ్ జిల్లా అధికారుల సూచనతో, హుస్నాబాద్ ఎక్సైజ్ స్టేషన్‌ను ప్రస్తుతం ఉన్న ప్రైవేటు అద్దె భవనం నుండి హుస్నాబాద్ ఏసీపీ ఆఫీసు వెనక గల మహిళా సమాఖ్య భవనంలోని మొదటి అంతస్తుకు బుధవారం మార్చబడిందని హుస్నాబాద్ ఎక్సైజ్ సిఐ పవన్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నుండి కరీంనగర్ రోడ్ లోని పాలకెంద్రం వెనక శాశ్వత ఎక్సైజ్ స్టేషన్ నిర్మాణ దశలో ఉందని దాని నిర్మాణం పూర్తయేవరకు స్టేషన్ మహిళా సమాఖ్య భవనంలోని మొదటి అంతస్తులో కొనసాగుతుందన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

హుస్నాబాద్‌టౌన్, డిసెంబరు 31, ప్రభాతవార్త : మండలంలోని పందిల్ల గ్రామంలో గల శ్రీ మహాలింగేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కొరకు అదే గ్రామానికి చెందిన అలువోజు వినోదశంకరయ్య దంపతులు 5వేలు రూ(ఐదువేల రూపాయలు) విరాళంగా ఇచ్చినట్లు ఆ గ్రామ సర్పంచ్ తోడేటి రమేష్ తెలిపారు. ఆలయ నిర్మాణం కోసం ముందుకు వచ్చి సహకరిస్తున్న ప్రతీ ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంకా ఎవరైనా దాతలు ఉంటే ముందుకు వచ్చి సహకరించాలని కోరారు.

నీటి సమస్య పరిష్కారానికి కృషి : సర్పంచ్

రామాయంపేట, డిసెంబరు 31, ప్రభాతవార్త : మండల పరిధిలోని ఆర్ వెంకటాపూర్ గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి సర్పంచ్ ఉమా సంజీవరెడ్డి చర్యలు చేపట్టారు. రామాలయం సమీపంలో నీటి సమస్య నెలకొనడంతో ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీమేరకు బోరు బావి తవ్వకాన్ని ప్రారంభించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు నీటి ఇబ్బంది లేకుండా, కాలనీవాసులకు నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. గ్రామంలో తాగునీటి సమస్య, రోడ్లు, డ్రైనేజ్ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా పూర్తి చేస్తానని ఆమె ప్రకటించారు. మండలంలోని ఆర్ వెంకటాపూర్ గ్రామం ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ విషయంలో అందరి సహకారాలు అవసరమన్నారు.

మూగ జీవలకు నట్టల నివారణ మందుల పంపిణీ

బెజ్జంకి, డిసెంబరు 31, ప్రభాతవార్త : మండల పరిధిలోని దాచారం గ్రామంలో బుధవారం పశువైద్యాధికారి హరిత ఆధ్వర్యంలో గ్రామంలో గల పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాడి రైతులు మూగజీవాలపట్ల జాగ్రత్తలు తీసుకుంటూ ఎప్పటికప్పుడే వ్యాక్సిన్, ఇతరత్రా రుగ్మతులకు నివారణ టీకాలను వేయించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ మానససంతోష్, ఉప సర్పంచ్ దీటి బాలనర్సు, కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు అశోక్, మహేష్, రాజు చంద్రయ్య, శ్రావణి, సోని, రాజు, గోపాలమిత్ర వెటర్నరీ డాక్టర్ సతీష్, రైతులు శంకర్, బీరయ్య, ర

నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ

-పారిశుధ్య కార్మికులకు, సూపర్‌వైజర్లకు సన్మానం

పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న బిఆర్ఎస్ నేతలు

రామచంద్రాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త:

భారతీనగర్ డివిజన్‌లో పారిశుధ్య కార్మికులతో కలిసి పటాన్‌చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి వి.రవికిరణ్‌రెడ్డి, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జి వెన్నవరం ఆదర్శరెడ్డి, కార్పొరేటర్ వెన్నవరం సింధూ ఆదర్శరెడ్డిలు నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించి ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన న్యూ ఇయర్ కేక్‌ను కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. డివిజన్ పరిధిలో ఉత్తమ సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులను, సూపర్‌వైజర్లను ఘనంగా సన్మానించారు. ఇదిలా ఉండగా ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో సత్యవతి నిర్వహణలో నూతన సంవత్సరం వేడుక లను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఆయాకార్యక్రమాల్లో ఎల్ఐజి కాలనీ అధ్యక్షులు యాదగిరిరెడ్డి, డైరెక్టర్లు లక్ష్మణ్, సామ్యూల్‌జాన్, మాజీ అధ్య క్షులు నారాయణరెడ్డి, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు నరసింహ, యూత్ నాయకులు మహేష్, విజయ్, రాజు, పారిశుధ్య సూపర్‌వైజర్ కేశవ్, పారిశుధ్య సిబ్బంది అనిల్, జిలానీ, సవిత తదితరులు పాల్గొన్నారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణానికి శ్రీకారం

-పూజలు చేసి ప్రారంభించిన కార్పొరేటర్ పుష్పనగేష్

అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

రామచంద్రాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త:

రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్ కాలనీ 7వ బ్లాక్‌లో 36.65లక్షలతో నిర్మించే అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పనులను కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనుల నిర్మాణానికి బుధవారం శ్రీకారం చుట్టారు. ఈవిషయమై కాలనీవాసులు కార్పొరేటర్‌ను శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గారెల శ్రీశైలంముదిరాజ్, బైకన్ నవీన్‌యాదవ్, బైకన్ సాయిలుయాదవ్, ఆలూరి లక్ష్మీనారాయణ, ఏర్కల్ శంకర్, సిఎం మల్లేష్, కరికి యాదయ్య, మన్నె వెంకటేష్, హబీబ్ బాయ్, నవీన్‌గౌడ్, అంజయ్య, మల్లేష్, ప్రవీణ్, రాజు, సుధాకర్, షేక్ అమన్, భిక్షపతి, పీటర్ జైపాల్, కాసాల వీరేశం, ఆలూరి అంజమ్మ, బైకన్ వనజ, మల్లేష్, బికే శ్రీనివాస్, సుంకు స్వామి, రవి, నాగభూషణం, శేఖర్, మల్లేశం, మన్నె రాములు, లలిత, సందేష్, సంతోష్‌గౌడ్, రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ టీచర్‌లతో సర్పంచ్ సమావేశం

ఆశ అంగన్‌వాడీ టీచర్‌లతో సమావేశం అయిన సర్పంచ్ జ్యోతిలక్ష్మి

న్యాల్‌కల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని పంచాయతీ కార్యాలయంలో బుధవారం గ్రామసర్పంచ్ జ్యోతిలక్ష్మి, ప్రవీణ్, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లతో ప్రత్యేకంగా మొదటిమారు సమావేశం అయ్యారు. అంగన్‌వాడీకి వస్తున్న చిన్నారుల, బాలింతల వివరాలు, వారికి అందిస్తున్న పౌష్టికాహారం వివరాలను సర్పంచ్ బాధ్యులను అడిగి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను క్రమం తప్పకుండా నడపాలని, చిన్నారులపై ప్రత్యేక దృష్టిని సారించాలని జ్యోతిలక్ష్మిప్రవీణ్ సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సరోజ, పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి గణితం టాలెంట్ పరీక్షకు భానుప్రియ

పుల్‌కల్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన పుల్‌కల్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 10వ తరగతిలో విద్యను ఆర్జిస్తున్న తెలుగు మీడియం విద్యార్థిని భానుప్రియ రాష్ట్రస్థాయి గణితం టాలెంట్ పరీక్షలకు ఎంపిక యింది. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించిన జిల్లాస్థాయి టాలెంట్ పరీక్షల్లో భానుప్రియ ప్రతిభచాటి రాష్ట్రస్థాయికి ఎంపికైన భానుప్రియను అధికారులు ప్రశంసాపాత్రంతోపాటు మొమెంటోను అందించి అభినందించారు. జనవరి 4న హైద్రాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి టాలెంట్ పరీక్షల్లో భానుప్రియ పాల్గొని మరోమారు తన ప్రతిభను చాటుతుందని కెజిబివి బాధ్యులు ఆశను వ్యక్తంచేశారు.

న్యూ ఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డిఎస్‌పి

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డిఎస్‌పి సైదానాయక్

జహీరాబాద్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

జహీరాబాద్ డివిజన్ పిఆర్‌టియు నూతన సంవత్సరం 2026 క్యాలెండర్‌ను డిఎస్‌పి సైదా నాయక్ బుధవారం డిఎస్‌పి కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలోఓ పిఆర్‌టియు టిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు తులసి రామ్ రాథోడ్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు శ్రీనివాస్, వరాలు, రమేష్ బానోత్, విఠల్, అమర్నాథ్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సతీష్‌గౌడ్, స్వామిదాస్, ఆయా మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం, తుకారాం చౌహాన్, భాగయ్య, అశోక్, యాదవులు, అర్జున్ చౌహాన్, ఆనంద్, మురళిధర్, పాండయ్య, నాయకులు యండి హుస్సేన్, వెంకటేశం, హన్మంత్ పవార్, వెంకటేశ్వర్లు, గోవర్ధన్, జితేంద్ర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పైప్‌లైన్‌ను శుభ్రంచేయించిన వార్డుసభ్యులు

సిర్గాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన సిర్గాపూర్‌లోని 8వ వార్డులో వాటర్‌ట్యాంక్ ద్వారా కాలనీకి సరఫరా అయ్యే వాటర్ పైప్‌లైన్ జామ్ అయినట్టు గుర్తించిన వార్డుసభ్యులు రాజాగౌడ్ పైప్‌లైన్‌ను శుభ్రంచేయించి నీటి సరఫరాకు అడ్డంకి లేకుండాచేశారు. మురుగుకాల్వ గుండా ఉన్న వాటర్ పైప్‌లైన్‌కు వార్డుసభ్యులు రాజాగౌడ్ పంచాయతీ సిబ్బందితో కలిసి సరిచేయించి శభాష్ వార్డుసభ్యులుగా అభినందనలు అందుకున్నారు.

త్వరితగతిన శివభక్త మార్కండేయస్వామి ఆలయనిర్మాణం

-త్వరలో ఆలయం ప్రారంభానికి సిద్ధం

నర్సాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

నర్సాపూర్ మండలపరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో గ్రామస్థుల సహకారంతో నిర్మిస్తున్న శ్రీశివభక్త మార్కండేయస్వామి ఆలయనిర్మాణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఈ ఆలయ వ్యవస్థాపకులు నక్క పెంటేష్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ ఆలయానికి సంబంధించిన మూలవిరాట్ విగ్రహం, ఇతర దేవతల విగ్రహాలు సిద్ధంగా ఉన్నాయి. అయితే ఈ ఆలయంలో ప్రతిష్ఠించనున్న శివలింగాన్ని కాశీ నుండి తీసుకురావడం జరిగింది. ఆలయంలో కావలసిన విగ్రహాలను అందుబాటులో ఉంచారు. కాగా, ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటుచేయడంతో పనులు పూర్తికానున్నాయి. ఆలయ నిర్మాణం దాతల సహకారంతో గ్రామస్థుల సహకారంతో వ్యవస్థాపకులు నక్క పెంటేష్ ఆధ్వర్యంలో ఆలయగోపురం, గడప, మండపం, ప్రహరీగోడలు వంటి పనులు పూర్తి కావచ్చాయి. ఇంకా ధ్వజస్తంభం ప్రతిష్ఠించడం ఒక్కటే మిగిలింది. ధ్వజస్తంభం ఏర్పాటుకు దాతలు సహకరించాలని పెంటేష్ కోరుతున్నారు. అంతేగాక కొన్ని చిన్న చిన్న పనులు మిగిలిపోగా, వాటిని కూడా త్వరలోనే పూర్తిచేస్తామని తెలిపారు. పనులన్నీ పూర్తయిన వెంటనే త్వరలో శ్రీశివభక్త మార్కండేయస్వామి ఆలయాన్ని ప్రారంభించి విగ్రహప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఆలయ నిర్మాణంతో రెడ్డిపల్లి గ్రామానికి కొత్తశోభ సంతరించుకుంటుందని, భక్తుల ఆలయ సందర్శనకు ఎంతో సౌకర్యంగా ఉందని పలువురి అభిప్రాయం.

నూతనంగా నిర్మిస్తున్న శ్రీశివభక్త మార్కండేయస్వామి ఆలయ దృశ్యం

హరీష్‌రావును కలిసిన తొంట కృష్ణకాంత్



హరీష్‌రావుకు శుభాకాంక్షలు తెలుపుతున్న తొంట కృష్ణకాంత్

రామచంద్రాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త:

శాసనసభాపక్ష ఉపనేతగా (డిప్యూటీ ఫ్లోర్ లీడర్)గా నియామకం అయిన మాజీమంత్రి, బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావును రామచంద్రాపురం డివిజన్‌కు చెందిన బిఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ తొంట కృష్ణకాంత్ బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో 112 డివిజన్ బిఆర్ఎస్వీ డివిజన్ అధ్యక్షులు శ్రవణ్ యాదవ్, ప్రమోద్, సురేష్, జావేద్‌లు మాజీమంత్రికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

రామచంద్రాపురాన్ని సర్కిల్‌గా చేయాలి

-జిహెచ్ఎంసి కమిషనర్‌తో ఎమ్మెల్సీ అంజిరెడ్డి



ఆర్‌వి కర్ణన్‌కు వినతిపత్రం అందచేస్తున్న ఎమ్మెల్సీ అంజిరెడ్డి

రామచంద్రాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త:

రామచంద్రాపురంను డివిజన్ కేంద్రంగా ఏర్పాటు చేసి సర్కిల్‌గా చేయాలని ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమైల్ అంజిరెడ్డి డిమాండ్‌చేశారు. బుధవారం జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌కు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా అంజిరెడ్డి మాట్లాడుతూ డీలిమిటేషన్‌తో పలు సర్కిల్‌లు మారాయని, ఇందులో భాగంగా రామచంద్రాపురండివిజన్‌ని పటాన్‌చెరు, రామచంద్రాపురం సర్కిల్ నుంచి నూతన సర్కిల్ అయిన అమీన్‌పూర్‌లోకి మార్చడంతో ప్రజలు పరిపాలన పరంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. రామచంద్రాపురం డివిజన్ జిహెచ్ఎంసిలోకి మారి 18 ఏళ్లు అయిందని, రామచంద్రాపురం డివిజన్ కేంద్రంగా మార్చాల్సిన అవసరం ఉందన్నారు. రామచంద్రాపురం, భారతీ నగర్ డివిజన్‌లను, నూతనంగా ఏర్పాటుకానున్న తెల్లాపూర్ డివిజన్‌లను కలుపుకుని రామచంద్రాపురం డివిజన్ సర్కిల్‌గా ఏర్పాటుచేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, స్థలాలు, అన్నిరకాల వసతులుగల రామచంద్రాపురాన్ని సర్కిల్‌గా మార్చాలన్నారు. కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు దేశ్‌పాండే, రామచంద్రాపురం కార్పొరేటర్ బూరుగడ్డ పుష్పనగేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను

మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

-సర్పంచ్ గుండె శివకుమార్

నర్సాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న సంక్షేమపథకాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని పెద్దచింతకుంట గ్రామసర్పంచ్ గుండె శివకుమార్ అన్నారు. బుధవారం నర్సాపూర్ మండలపరిధిలోని పెద్దచింతకుంటగ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్రప్రభుత్వం అందించిన ఇందిరమ్మ చీరెలను నూతనంగా ఎన్నికైన గ్రామసర్పంచ్ గుండె శివకుమార్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా సర్పంచ్ గుండె శివకుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమపథకాలను మహిళలందరితోపాటు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో గ్రామసర్పంచ్ గుండె శివకుమార్‌తోపాటు ఉపసర్పంచ్ కుమ్మరి అంజయ్య, వార్డుసభ్యులు శక్రునాయక్, కాటన్ కిష్టమ్మ, కట్ట మల్లమ్మ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలో ఉన్న భూమి పట్టామార్పిడి

-రైతుకు పట్టాను అందచేసిన అధికారులు



పట్టామర్పిడి చేసి రైతుకు పట్టాను అందచేస్తున్న అధికారులు

చౌటకూరు, డిసెంబరు 31, ప్రభాతవార్త:

63 ఏళ్లుగా కబ్జాలో ఉన్న భూమికి రెవిన్యూ అధికారులు పట్టామార్పిడి చేసి మంగళవారం రెవిన్యూ అధికారులు రైతుకు పట్టాను అందించారు. మండల కేంద్రమైన చౌటకూరు గ్రామానికి చెందిన దూడ సిద్దయ్య సర్వే నంబర్ 1527, 1531లో 37 గుంటల భూమిలో 1962-63వ సంవత్సరం నుంచి కబ్జాలో ఉంటూ వస్తున్నాడు. పట్టాదారు కాలంలో పర్వతగారి లింగారెడ్డి పేరు ఉండగా అనుభవదారు కాలంలో దూడ సిద్దయ్య అని నమోదై ఉంది. సిద్దయ్య మరణించాక కుమారులు దూడ మాణయ్య, మల్లేశంలు సాగు చేసుకుంటూ వస్తున్నారు. పర్వతగారి లింగారెడ్డి పేరున భూమి ఉండటంతో లింగారెడ్డి మృతిచెందడంతో కుటుంబసభ్యుల పేరున పట్టామార్పు అయింది. కబ్జాలో ఉన్నందున తమకు కాకుండా ఇతరుకు పట్టా చేసివ్వడం సరికాదని, తమకు న్యాయం చేయాలని మల్లేశం గత నవంబరు 20న తహసీల్దార్ కార్యాలయం ముందు ఒంటిపై పెట్రోలు పోసుకుని ఆత్మహత్యాయత్నం చేసిన విషయం పాఠకులకు విదితమే. రెవిన్యూ అధికారులు విచారణ చేపట్టగా గత 63 ఏళ్లుగా దూడ మాణయ్య, మల్లేశంలు కబ్జాలో ఉన్నట్లు తేలడంతోపాటు 2007లో సింగూరు ప్రాజెక్టు కాలువ తవ్వకంలో 10గుంటల భూమి కోల్పోగా నష్టపరిహారం దూడ మాణయ్య అందుకున్నట్లు రికార్డులు ధృవీకరించడంతో రెవిన్యూ అధికారులు పట్టామార్పిడి చేసి మంగళవారం రైతుకు అందచేశారు.

ఉట్పల్లిలో బోరుకు మోటారు బిగించిన సర్పంచ్

బోరుకు మోటారును బిగింపచేయిస్తున్న సర్పంచ్ నాగమ్మ పండరి

నాగల్‌గిద్ద, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఉట్పల్లిలోని కుమ్మరి గల్లిలో నూతనంగా వేసిన బోరుకు గ్రామసర్పంచ్ తిమ్మాపూర్ నాగమ్మ పండరి బుధవారం మోటారును బిగింపచేయించారు. బోరు మోటారును ఏర్పాటుచేసిన సర్పంచ్‌ను కాలనీవాసులు అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డుసభ్యులు సురేఖ జ్ఞానోభా, నాగప్ప, పండరి పటేల్, మాణిక్‌రెడ్డి, అంజిరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, మారుతిరెడ్డి, లక్ష్మణ్, వడ్ల సుభాష్, నాగన్న, మోహన్, బసప్ప, మేత్రి బసప్ప, మేత్రి సంజీవ్, రామప్ప, రాజు, గోపాల్, రమేష్ పాల్గొన్నారు.

గైరాన్ తండాలో

వాటర్ సప్లై పైపులకు మరమ్మతులు

సిర్గాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని గైరాన్‌తాండలో మంచినీటి సరఫరా సమస్యను సర్పంచ్ మోహన్ పరిష్కరించారు. గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన మోహన్ బుధవారం గ్రామంలో నెలకొన్న సమస్యను మొదటగా తాగునీటి ఎద్దడి సమస్యను పరిష్కరించారు. గ్రామంలో గతంలో వేసిన వాటర్ సప్లై పైప్‌లైన్ సక్రమంగా లేకపోవడంతో నీటి సరఫరాకు ఏర్పాడుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించి లీకేజి లేకుండా చర్యలుతీసుకుని, అవసరమైన చోట కొత్త పైప్‌లైన్ వేసి గ్రామస్థులతో శభాష్ సర్పంచ్ అనిపించుకున్నారు. గ్రామాభివృద్ధే లక్ష్యంగా పాలనసాగిస్తానని సర్పంచ్ గ్రామస్థులకు భరోసా కల్పించారు.

బాల్య వివాహాలను నిర్మూలించాలి

-మండల్ లీగల్ సర్వీస్ కమిటీ న్యాయవాది సిహెచ్ స్వరూపరాణి

న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాది సిహెచ్ స్వరూపరాణి తదితరులు

నర్సాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

విద్యార్థులతో పాటు ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం బాధ్యత తీసుకొని పర్యావరణాన్ని రక్షించాలని, అదేవిధంగా బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ లీగల్‌కౌన్సిల్ న్యాయవాది సిహెచ్ స్వరూపరాణి పేర్కొన్నారు. బుధవారం మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జ్, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ న్యాయమూర్తి హేమలత ఆదేశాల మేరకు నర్సాపూర్ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ బాల్య వివాహాల నిర్మూలన అంశాలపై న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమానికి న్యాయవాది సిహెచ్ స్వరూపరాణి ముఖ్యఅతిథిగా హాజరుకాగా, ఎంఈఓ తారాసింగ్, నర్సాపూర్ ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సాయిరాం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ విటల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది సిహెచ్ స్వరూపరాణి మాట్లాడుతూ, విద్యార్థినీవిద్యార్థులు పర్యావరణ పరి రక్షణలో భాగస్వాములై, తమ పుట్టినరోజు సందర్భంగా ఒక మొక్కనాటి, రక్షించి, వృక్షంగా పెంచాలన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సూచించారు. అంతేగాక బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై బాలికల భవిష్యత్తును కాపాడాలన్నారు. ఎక్కడైనా అక్రమంగా వయసురాని ఆడపిల్లలకు పెళ్లిళ్లు చేస్తే వారు చట్టరీత్యా కఠినంగా శిక్షించబడతారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయ సంఘం నాయకులు సామ్యనాయక్, లీగల్‌సర్వీస్ సిబ్బంది ఆంజనేయులు, అరుణ, ఉపాధ్యాయులు విద్యార్థినీవిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసు భవనాన్ని ఏర్పాటుచేయాలి

-బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం

రామచంద్రాపురం, డిసెంబరు 31, ప్రభాతవార్త:

రామచంద్రాపురంలో పోస్టాఫీసు భవనాన్ని ఏర్పాటు చేయాలని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు, బాలాజీ ఫౌండేషన్ చైర్మన్ బలరాం డిమాండ్ చేశారు. బుధవారం బలరాం తననివాసంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రామచంద్రాపురానికి అన్నిరంగాల్లో అన్యాయం జరుగుతున్నా అధికారులు కాని, పాలకులు కాని పట్టించుకున్న పాపాన పోలేదని ఆందోళన వ్యక్తంచేశారు. రామచంద్రాపురంలో ఉన్న డివిజన్ జిహెచ్ఎంసి కార్యాలయాన్ని పటాన్‌చెరుకు తరలించడాన్ని ఇందుకు ఉదహరించారు. రామచంద్రాపురం మెయిన్‌రోడ్డుకు బస్టాండు సమీపంలో ఉన్న పోస్టాఫీసును బీరంగూడ సాయినగర్ కాలనీ సరిహద్దులో ఉన్న కమ్యూనిటీహాల్‌లో ఏర్పాటుచేయడం శోచనీయమని విచారం వ్యక్తంచేశారు. సంబంధిత అధికారులు స్పందించి రామచంద్రాపురంలో పోస్టాఫీసు భవనాన్ని ఏర్పాటుచేయాలని బలరాం డిమాండ్‌చేశారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ఎస్ఐ రవిగౌడ్

కల్హేర్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని జరుపుకునే వేడుకల్లో ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని, సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రవిగౌడ్ సూచించారు. కొత్త సంవత్సరం పేరుతో శుభాకాంక్షల నెపంతో వాట్సాప్‌లో గుర్తుతెలియని వ్యక్తులనుంచి వచ్చిన లింక్‌లను, ఎపికె ఫైల్స్‌లను క్లిక్ చేయవద్దని, డౌన్‌లోడ్ చేసుకోవద్దని మండల ప్రజలకు ఎస్ఐ సూచించారు. సైబర్ నేరగాళ్లు మొబైల్ డేటా, బ్యాంక్, యుపిఐ వివరాలు, వ్యక్తిగత సమాచారం దొంగిలించే అవకాశాలు ఉంటారని, అందుకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. న్యూఇయర్ గిఫ్ట్, సర్‌ప్రైజ్, గ్రీటింగ్స్ అంటూ వచ్చే మెస్సేజ్‌ల మోజులో పడి తమ వ్యక్తిగత వివరాలు గుర్తు తెలియని వారికి అందచేయవద్దన్నారు.

83వేలకు లడ్డును దక్కించుకున్న నరసింహులు

-లడ్డు ప్రసాదాన్ని అందచేసిన ఆలయ అర్చకులు

లడ్డుప్రసాదాన్ని నరసింహులుకు అందిస్తున్న అర్చకులు ప్రవీణ్‌శర్మ

అల్లాదుర్గం, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మండల కేంద్రమైన అల్లాదుర్గంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించి లడ్డు వేలంలో డాక్టర్ నరరసింహులు 83వేల రూపాయలకు లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకున్నారు. మంగళవారం రాత్రి వైకుంఠ ఏకాదశిపర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయంలో నిత్యపూజలు అందుకున్న లడ్డును వేలంవేయగా భక్తులు పోటీపడి వేలంపాడినా, లడ్డును డాక్టర్ నరసింహులు 83వేలకు సొంతం చేసుకున్నారు. ఆలయ కమిటీ సమక్షంలో ఆలయ అర్చకులు ప్రవీణ్‌శర్మ డాక్టర్ నర్సింహులును శాలువాతో సన్మానించి లడ్డు ప్రసాదాన్ని అందచేసి ఆశీర్వచనాలు చేశారు.

జిపిలో మండల కమిటీ ఏర్పాటు

జిపిఓ మండల కమిటీ దృశ్యం

ఝరాసంగం, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మండల గ్రామ పాలన అధికారుల కమిటిని రాష్ట్ర కమిటి సూచనల మేరకు బుధవారం ఏర్పాటు చేసుకున్నారు. జిపిఓ మండల కమిటి అధ్యక్షులుగా ఈ విజయ్, ఉపాధ్యక్షులుగా పి శ్రీశైలం, ప్రధాన కార్యదర్శిగా యం మల్లేషం, కార్యదర్శిగా ఎన్ నవిన, కోశాధికారిగా యండి లతీఫ్, సలహాదారుగా పి పరమేశ్వర్, కార్యవర్గ సభ్యులుగా జిపి రత్నం, జ్యోతి, నర్సింలులను ఎన్నుకున్నారు.

కొడుకును తనపాఠశాలలో చేర్చుకున్న ఉపాధ్యాయిని

కుమారుడిని తన పాఠశాలలోనే చేర్పించుకున్న ఉపాధ్యాయిని జగదేవి

సిర్గాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వాసర్‌లోని ఎంపిపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తున్న బి.జగదేవి తన కుమారుడిని ప్రయివేటు పాఠశాలకు పంపకుండా తను విధులు నిర్వహిస్తున్న పాఠశాలలోనే చేర్చుకుని అందరికీ ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులు నాణ్యమైన విద్యను అందుకుంటారని, అందుకు ప్రతి ఒక్కరు ప్రయివేటుకు పరుగులు పెట్టకుండా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి విద్యను అందించాలని ఉపాధ్యాయిని జగదేవి సూచించారు.

మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సహకరించాలి

-జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ నాన్‌ఫామ్ యాదయ్య

సమావేశంలో మాట్లాడుతున్న డిపిఎం యాదయ్య తదితరులు

నర్సాపూర్, డిసెంబరు 31, ప్రభాతవార్త:

సిఆర్‌పిలు, సిసిలు అకుంఠితదీక్షతో పనిచేసి మహిళలు ఆర్థికంగా ఎదగడానికి సహకరించాలని ప్రాజెక్ట్ మేనేజర్ నాన్‌ఫామ్ యాదయ్య అన్నారు. నర్సాపూర్‌లోని మండల సమాఖ్య కార్యాలయంలో చిలిపిచెడ్ ఎస్‌వి ఈపి బ్లాక్ సిఆర్పిలకు, సిసిలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రాజెక్టు మేనేజర్ నాన్‌ఫామ్ యాదయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన వ్యాపారాల ప్రారంభం, ప్రస్తుత వ్యాపారానికి కావలసిన నైపుణ్యాలు మార్కెటింగ్ రుణ సదుపాయాలను అందించడం వంటి వాటిపై సిఆర్పీలు, సిసిలు మహిళల్లో చైతన్యం కలిగించాలన్నారు. ఈ ప్రాజెక్టులోని మహిళలకు వ్యాపారంలో అన్ని సదుపాయాలు కల్పించటానికి సిఆర్పీలు సిసిలు అకుంఠితదీక్షతో పనిచేసి, వారిని ఆర్థికంగా ఎదగడానికి కృషిచేయాలని సూచించారు. కార్యక్రమంలో యాదయ్యతో పాటు ఎస్‌విఈపి ఎపిఎం గౌరీశంకర్, నర్సాపూర్ కౌడిపల్లి మండలాల ఎపిఎం సంగమేశ్వర్, సంగీత, సిసిలు నాగరాజు, రవీందర్, శ్రీకాంత్, ప్రవీణ, సబిత, వెంకటలక్ష్మి, రజిత భాగ్య, పురుషోత్తం, రమేష్, అకౌంటెంట్ మల్లేశం, సిఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.